నేటి దినపత్రిక సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 08, డిసెంబర్ 2024 పేజీలు - 8

# వెల్లంల పైలాన్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం

- లక్ష ఎకరాలకు సాగునీరు - బ్యాలెన్సింగ్ నెట్‌వర్క్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి

- పనుల పూర్తికి యుద్ధ ప్రాతిపదికన చేపడుతాం

- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాలలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం, బ్రాహ్మణ వేల్లెముల వద్ద ఆవిష్కరించారు. అనంతరం ఆయన బ్రాహ్మణ వెల్లేముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో పూజలు చేశారు. 674.67 కోట్ల రూపాయల అంచనాతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 469 కోట్లు ఖర్చయ్యాయి. ఈ పథకం కింద దాదాపు అన్ని ప్రధాన పనులు పూర్తయ్యాయి,కాగా బ్యాలెన్సింగ్ నెట్ వర్క్ పనులు మాత్రం పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి మొదటి విడతలో బ్రాహ్మణ వెల్లెముల ద్వారా 50 వేల ఎకరాల కు సాగు నీరు అందించనున్నారు.నల్గొండ జిల్లా లోని నార్కెట్ పల్లి, నల్గొండ, చిట్యాల, మునుగోడు, రామన్నపేట, కట్టంగూరు, శాలిగౌరారం మండలాలలోని లక్ష ఎకరాలు సాగవుతుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుట్ట సుఖేందర్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ, భువనగిరి ఎం





పి లు కుందూర్ జయవీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, రాజగోపాల్ రెడ్డి, బాలునాయక్, బీర్ల ఐలయ్య,మందుల శామ్యూల్, నేతి విధ్యా సాగర్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్, జిల్లా ప్రాజక్టుల ఈ ఎన్ సి అజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ 2వ యూనిట్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి**

**800 మెగావాట్ల విద్యుత్‌ను గ్రీడ్‌కు అనుసంధానం**



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం వీర్ల పాలెం వద్దనున్న యాదాద్రి ధర్మ ల్ పవర్ స్టేషన్‌లోని 2వ యూనిట్ ను రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం ప్రారం భించారు. ఈ విద్యుత్ ప్లాంటును జాతికి అంకితం చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. కాగా వై టిపిఎస్ 2వ యూనిట్ ప్రారంభిం చేందుకు అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. పోలీసు లు భారీ బందోబస్తు నిర్వహిం చారు. శనివారం సాయంత్రం 4.20 గంటలకు హెలికాప్టర్ ద్వారా వైటిపిఎస్ చేరుకున్న సి ఎం ప్రత్యేక కాన్వాయ్ ద్వారా పవర్ ప్లాంట్ పైలాన్ చేరుకొని ఆవిష్కరించి యూనిట్ 2 ద్వారా విద్యత్ ఉత్పత్తిని ప్రారంభించి 800 మెగా వాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. తిరిగి కాన్వాయ్ ద్వారా హెలిఫ్యాడ్‌కు చేరుకొని 5 గంటలకు హెలికాప్టర్ ద్వారా నల్గొండకు వెళ్లిపోయారు. పవర్ ప్లాంట్‌లో 40 నిమిషాలు గడిపి ప్లాంట్‌కు సంబంధించి అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డి, టీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, సీఈ సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# రాబోయే నాలుగేళ్లలో తెలంగాణను భారతదేశానికి మోడల్‌గా చేసి చూపిస్తాం

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**నల్గొండ జిల్లా బ్యూరో**

ఒకే నల్లగొండ ప్రజలకు కరెంటు, నీళ్లు, వైద్యం అందుబాటులోకి తెచ్చాం, రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళి కలు సిద్ధం చేసుకుని, మరోవైపు అప్పులు తీర్చుకుంటూ ముందుకు పోతున్నామని.. మొదటి ఆరు నెలలు పార్లమెంటు ఎన్నికల కోడ్ కిందికి పోగా మిగిలిన ఆరు నెలల్లోనే అద్భుతాలు సృష్టించా మని.. మిగిలిన 4 ఏళ్లలో తెలంగాణను యావత్ భారతదేశానికి ఒక మోడల్గా చేసి చూపిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన నల్లగొండలో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ నేతలు నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టును పదేళ్లలో పూర్తి చేయలేక పోయారని అన్నారు. శ్రీశైలం సొరంగ మార్గం 10 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా ఏడాదికి ఒక్క కిలోమీటర్ తోవ్విన అది పూర్తయ్యేది.. కృష్ణా జలాలు గలగల పారేవి కానీ టిఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదని అన్నారు. ఒక



ఎస్ ఎల్ బి సి సొరంగమే కాదు, బ్రాహ్మణ వెల్లెంలా, డిండి, నక్కలగండి అన్ని పక్కకు పడేశారని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు జిల్లా ప్రజలకు టిఆర్ఎస్ నేతలు సినిమా చూపించారని విమర్శించారు. 20 22లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కాలుష్యం పేరుతో అభ్యంతరం చెబితే టిఆర్ఎస్ నేతలు 20 22 నుంచి 20 24 వరకు యాదాద్రి ప్రాజెక్టు విషయాన్ని గాలికి వదిలేసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుపై దృష్టి పెట్టి వెంటనే ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి పవర్ ప్రాజెక్టు ప్రారంభానికి అనుమతులు సాధించి.. ఏడాది కాలంలోనే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించామని తెలిపారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టు పూర్తికి ప్రతినెల సమీక్ష చేసి ఈరోజు విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి గ్రిడ్డుకు అనుసంధానం చేసాము అన్నారు. శ్రీశైలం సొరంగ మార్గాన్ని సంపూర్ణంగా పూర్తి చేస్తాం, చేసిన పనులకు ప్రతినెల బిల్లులు చెల్లించి నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు పారిస్తామని తెలిపారు. ఫిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ పనులకు అనుమతులు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యేలు కోరారు.. ఆ పనులకు ఆర్థిక అనుమతులు ఇచ్చాకే ఇక్కడికి వచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. పేద బిడ్డల చదువుల కోసం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలకు ఏడాదికి 70 కోట్లు ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఐదువేల కోట్లు కేటాయించామని, ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఓవైపు విద్య, మరోవైపు వైద్యం, విద్యుత్తు, ఉద్యోగాలు.. సంక్షేమం అన్ని రంగాల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా ముందుకు పోతున్నామని తెలిపారు. నల్గొండ జిల్లాలో ఒకేరోజు మెడికల్ కళాశాల ప్రారంభించి పేదలకు వైద్యం, యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ లో విద్యుత్ ప్రారంభించి విద్యుత్ ఉత్పత్తి, బ్రాహ్మణ వెల్లేముల ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి సాగునీరు ఒకేరోజు వైద్యం, విద్యుత్తు, సాగునీరు నల్లగొండ ప్రజానీకానికి అంకితం చేశామని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. అక్కడ అందుతున్న సేవల గురించి సంబంధిత రిజిస్టర్లు తనిఖీ చేశారు. అనంతరం నారాయణపురం, తంగడపల్లి ఆరోగ్య ఉపకేంద్రంలోని పని చేస్తున్న ఎంఎల్‌ఎచ్పి లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు, ప్రజలకు అందిస్తున్న సేవలు, ఆన్లైన్ సంబంధిత గురించి తెలుసుకున్నారు. సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందిచలని సూచించారు. వారి వెంట మండల వైద్యాధికారి డాక్టర్ కాటం రాజు, సూపెర్వైసోర్ సత్యనారాయణ, ఝాన్సీ, ఇస్తారీ, స్టాఫ్ నర్స్ సౌజన్య, ల్యాబ్ టెక్నీషియన్ ఇందిర, ఫార్మసిస్ట్ ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్దులకు హెల్ప్ ఏజ్ ఇండియా చేయూత





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం, మందోళ్లగూడెం, తంగడపల్లి గ్రామలలో స్వచ్చంద సేవా సంస్థ హెల్ప్ ఏజ్ ఇండియా సిఎస్ఆర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు చేతి కర్రలు, ట్రైపాడ్, వాకర్స్, వీల్ చైర్స్, స్నానపు కుర్చీలు వయోవృద్దులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హెల్ప్ ఏజ్ ఇండియా ప్రాజెక్ట్ అధికారి టి.షడ్రక్ హజరై మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాలలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్)హెల్ప్ ఏజ్ ఇండియా జీవనోపాధి, వృద్ధుల సంఘాలకు డిజేబుల్ డివైస్ అందజేశారని అన్నారు. ఈ సంస్థ వృద్దుల కోసం పని చేస్తూనందని తెలిపారు. ఈ కార్యక్రమలు అన్ని మిర్నల్ శ్రీకాంత్, యేతేంద్ర యాదవ్ వారి ద్వారా ఉమ్మడి రాష్ట్రాలలో జరుగుతున్నయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, రాజయ్య, మల్లయ్య, ఢిల్లి శ్రీలత, వర్కాల స్వప్న, నాగమణి, అనూష, ధనలక్ష్మి, సుజాత, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన త్రిబుల్ ఆర్ బాధితులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి, రీజినల్ రింగ్ రోడ్ రైతుల భూములు కోల్పోతున్నాయని అధికార పార్టీ చట్ట ప్రకారం కాకుండా తక్కువ ధరకే భూములు లాక్కుంటున్నారని తెలియజేశారు. ఈ



సమస్యను అసెంబ్లీ లో లేవనెత్తి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, చౌటుప్పల్ మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బోరం ప్రకాష్ రెడ్డి ,సందగళ్ల మల్లేష్, జాలవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన సామిడి బుచ్చిరెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం లబ్ధిదారుని కుటుంబానికి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, గ్రామ శాఖ కోశాధికారి బద్రి పోచయ్య, ఊదరి లింగయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజీ సతీష్, జంగం శేఖర్, ఐతరాజు శ్రీకాంత్, దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేతావత్ బిచ్యనాయక్ మృతి బాధాకరం

**- కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం ప్రశాంత పురి తండ గ్రామానికి చెందిన కేతావత్ బిచ్యనాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకట్ రెడ్డి, కేతావత్ బీల్య నాయక్‌లు అన్నారు. శనివారం ప్రశాంతపురి తండాలో బిచ్య నాయక్ పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కేతావత్. బంగారి జగన్ నాయక్ తదితరులున్నారు.

## నల్లగొండ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండలో బహిరంగ సభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు బస్సులో బయలుదేరారు. అదేవిధంగా గోడకొండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సభకు వెళ్లారు. మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, ఊరే .లక్ష్మణ్, మాస భాస్కర్, నగేష్, మద్దెల కృష్ణ.బి. భాస్కర్, కే.శ్రీనివాస్, రహీం, జంగయ్య, కృష్ణ, పి.రాజేష్ గౌడ్, తలారి శ్రీనివాస్, అశోక్, పడకంటి శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్‌యుఐ నాయకులు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి కొండకు పోటెత్తిన భక్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామికి శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వాస అంజయ్య దంపతులు వెంకటేశ్వర స్వామికి, నూతన వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా జనరల్ స్టోర్ వ్యాపారస్తులు రమేష్ లక్ష్మి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు, గోడకొండ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి అయ్యప్ప భక్తులు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ కమిటీ తరఫున వారి కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెంకటేశ్వర స్వామి గుడికి ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామికి, కోనేరు పక్కన శివాలయానికి, గణపతికి భక్తులు పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## సి-1 ఫ్యాషన్ హబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న లక్ష్మణ్ బావోజి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని నూతనంగా ఏర్పాటు చేసిన సి1 ఫ్యాషన్‌హబ్ రెడ్‌మెంట్ బట్టల షాప్ ప్రారంభోత్సవంలో లక్ష్మణ్ బావోజీ పాల్గొన్నారు. చింటూ, కళ్యాణ్, బాలు, సంజీవ, సుమన్, శంకర్, కేసి, సునీత, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో మహిళ మృతి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల కేంద్రం తంగడిపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన చింతల భారతమ్మ (50) శనివారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో తన నివాస గృహంలో సంపులో ఉన్న నీటిని ఇంటి పైన ఉన్న వాటర్ ట్యాంకు కు ఎక్కించడానికి మోటార్ కు ఉన్న విద్యుత్ కనెక్షన్ కు ఇంటిలోని విద్యుత్ కనెక్షన్ జాయింట్ చేస్తుండగా అప్పటికే మోటర్ స్విచ్ ఆన్ చేసి ఉండటం వల్ల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మహిళా కింద పడిపోవడంతో చుట్టు ప్రక్కల ప్రజలు గమనించి మృతురాలిని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వ వైద్యులు అప్పటికే మరణించినట్లు తెలిపినారని సిఐ మన్మధ కుమార్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# జలాల్‌పురం చెరువు కట్ట పై గ్రామస్తుల ధర్నా



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం గ్రామం చెరువు కట్ట మూలమలుపు వద్ద శనివారము తెల్లవారుజామున కారు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురు యువకులు మృతి చెందడంతో ప్రతినిత్యం ప్రమాదాలకు నిలయం కావడంతో గ్రామస్తులంతా చెరువు కట్టపై ధర్నా నిర్వహించారు. సందర్భంగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తక్షణమే చెరువు కట్ట రోడ్డు వెడల్పు చేయాలని మూలమలుపు వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని చెరువు కట్ట వెంట ప్రహరీ ని నిర్మించాలని, అతివేగంగా వాహనాలు వెళ్లకుండా స్పీడ్ బ్రేకర్లను వేయించాలని అదేవిధంగా భారీ కేట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నటన స్థలానికి చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ మహేందర్ రెడ్డి,సిఐ రాములు, ఎస్సై భాస్కర్ రెడ్డి చేరుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామనడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బైరు బాలరాజు గౌడ్,గ్రామ నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,గోరంటి ప్రదీప్ రెడ్డి,పాలకుర్ల కుమార్ గౌడ్,కేసారం సురేందర్ రెడ్డి,గుండ్ల రమేష్ ముదిరాజ్,భాస్కర్ ముదిరాజ్, దర్శన్ ముదిరాజ్,శ్రీరాములు ముదిరాజ్, పాలకుర్ల నవీన్ గౌడ్,బైరు శివాజీ గౌడ్, ఉపేందర్ గౌడ్,మల్లేష్ గౌడ్,భరత్ గౌడ్, కొయ్యడ శ్రీకాంత్ గౌడ్,గణేష్ గౌడ్,పిట్ట ప్రశాంత్ రెడ్డి, గుండ్ల పరమేష్ ముదిరాజ్, దినేష్ గౌడ్,శశిధర్ రెడ్డి,క్రాంతి కుమార్ గౌడ్, ఆకాష్ ముదిరాజ్, ఊర రామచంద్రం, మక్బూల్ మరియు గ్రామంలోని యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన వంగేటి లింగారెడ్డికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వచ్చిన రూ .33 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారము ఇంద్రియల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి. వెంకటేష్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర మహేందేర్, బీమాగౌని రాజారామ్, జింక లక్ష్మయ్య, షేక్ రసూల్, దొడ్డి సుధాకర్, మల్లేపల్లి సురేందేర్ రెడ్డి, మొగిలిపాక శంకరయ్య, గుగ్గులోశ్రీహరి నాయక్, శెట్టి శ్రీమన్నారాయణ మరియు మొగిలిపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షుడుగా వర్కాల భానుచందర్ గౌడ్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలు గత మూడు నెలల క్రితం ఆన్లైన్ పద్ధతి ద్వారా నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన వర్కాల భానుచందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షుడుగా అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. శనివారము ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఎం భారీ బహిరంగ సభలను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఈనెల 15న చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పట్టణ కమిటీ సమావేశంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడిన నుండి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం, విద్యా, వైద్యం, ఉపాధి అందరికి అందించాలని, ప్రాజెక్టులు పూర్తి చేయాలని, మూసీ జల కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జిల్లాలు అందించాలని, స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఈ మూడు రోజులు నిర్వహిస్తున్న మహాసభలలో మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని ఈ సందర్భంగా 15న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనమండలి సభ్యులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లె సీతారాములు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొంటున్నారని అన్ని వర్గాల ప్రజలు ఈ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. అనంతరం బహిరంగ సభను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు కొడె బాల్ నర్సింహ, వడ్డెపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, కొనమోని కృష్ణ , బెతి కమలమ్మ పార్టీ సభ్యులు ఎలగందుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికల విద్యాలయాలను పరిశీలించిన మండల అధ్యక్షులు

మోతె, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వివిధ వసతులను పరిశీలించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. పిల్లలకు మంచి పోషిక ఆహారం అందిస్తూ మంచి విద్యను అందిస్తూ పిల్లల భవిష్యత్తుకు కృషి చేయాలనీ స్కూల్ ఇంచార్జీకి, ఉపాధ్యాయులను కోరారు. ఇట్టి స్కూల్‌కి ఎలాంటి అవసరలు ఉన్న మాకు తెలియజేయండి గౌరవ స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎలాంటి సమస్యను ఐన పరిష్కరించడానికి మా వంతుగా కృషి చేస్తామని చెప్పారు.

# పంచాయతీ కార్యాలయానికి స్థలం పరిశీలించిన సంతోష్ రెడ్డి



మోతె, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో కీ.శే. కారింగుల రఘుపతి లింగమ్మల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కారింగుల జానయ్య లక్ష్మినర్సమ్మ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి 2 గుంటలు భూమిని విరాళంగా ఇవ్వడం జరిగింది. ఇట్టి స్థలాన్ని పరిశీలించి అనంతరం కుటుంబ సభ్యులను అభినంధించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో పిఆర్ ఏఇ రంగారావు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ అటెండర్ జ్యోతికి ఘనంగా వీడ్కోలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక మర్రిగూడ బ్రాంచ్ ప్రారంభం నుండి అటెండర్‌గా జ్యోతి 16 సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. మర్రిగూడ నుండి లేంకలపల్లి ఏపీజీవీబీ బ్రాంచ్‌కి ట్రాన్స్‌ఫర్ అవుతున్న సందర్భంగా శనివారం మర్రిగూడ బ్యాంకులో మేనేజర్ దేవేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగిగా చాలాకాలం మర్రిగూడలో విధులు నిర్వహించి ఇక్కడి ఖాతాదారుల మన్ననలు పొందినట్లు తెలిపారు. మండలానికి చెందిన నాయకులు ఖాతాదారులు అటెండర్ జ్యోతికి ఘనంగా వీడ్కోలు పలికారు. సన్మానించిన వారిలో అమరవీరుల ఆశయ సాధన సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కొలుకులపల్లి యాదయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ పగడాల లింగయ్య, క్యాషియర్ వెంకటేష్, ఆంబోతు భీమ్ జి నాయక్, పుప్పాల యాదయ్య, బుచ్చప్ప, తుప్పరి యాదయ్య పాల్గొన్నారు.

# శాంతియుత నిరసన దీక్ష

చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని కోరుతూ రాష్ట్ర సంఘంపిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం శాంతియుత దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యూలర్ చేసే వరకు- పే స్కేల్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తేజ, స్పందన, విజయనిర్మల కవిత, శ్రీధర్ ఝాన్సీ రాణి, స్వరూప, కృష్ణ, శోభన్ సుమలత, నరసింహారావు రాద పాల్గొన్నారు.



# సమగ్రశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల శాంతియుత రిలే నిరాహార దీక్షలు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేయుచున్న అన్ని విభాగాలులు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ మెసెంజర్) రాష్ట్ర ఎస్ఎస్ఏ జేఏసీ అదేనుసారం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీనీ గుర్తు చేస్తూ తలపెట్టిన సమ్మె మరియు సమ్మె ఆవశ్యకతను రాష్ట్ర అధికారులకు, జిల్లా అధికారులకు, మండల విద్యాధికారులకు రాష్ట్ర జేఏసీ,జిల్లా జేఏసీ మరియు మండలంలో పనిచేయుచున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులందరూ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా శనివారం పట్టణంలోని మండల వనరుల కేంద్రం నందు సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్‌లో దాదాపు 20 సంవత్సరాల నుండి కాంటాక్ట్ పద్ధతిలోనే పనిచేయుచున్నామని, తమకు ఎటువంటి ఉద్యోగ భద్రతలేదని,ఎలక్షన్లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఎస్ఎస్ఏ ఉద్యోగులందరినీ క్రమబద్దీకరణ చేసి రెగ్యులర్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగినదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్న సందర్భంగా ఎటువంటి



హామీని నిలబెట్టుకోలేదన్నారు. సీఎం ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని అన్ని విభాగాలను రెగ్యులైజేషన్ చేయాలన్నారు. అప్పటి వరకు టైమ్ స్కేల్ ఇవ్వాలని వారు కోరారు. మండలంలోని అన్ని ఉపాధ్యాయ యూనియన్స్ మద్దతు తెలపాలని వారు కోరారు. కార్యక్రమంలో ఐఇఆర్‌పిలు శ్రీనివాస్, గోవింద్ సిఆర్‌పిలు సైదులు, బ్రహ్మం, రమేష్, ఎల్‌డిఏ అబ్దుల్ అలీం, ఎంఐఎస్ సమీనా, పిటిఐలు కామల్ల రాజు, పాశం శేఖర్,రవి,లక్ష్మి, ఉషా రాణి, మున్ని బేగం,విజయలక్ష్మి, బాల సైదులు,నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : యువత అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫేమస్ బేకరీని ఆమె మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి,వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. యువత ఏదో ఒక రంగంలో వ్యాపారం రీత్యా స్థిరపడి లాభాలను పొందుతూ పదిమందికి సహాయం చేస్తూ వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. బేకరీలో తయారు చేసే తినుబండరాలకు నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ వ్యాపారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడపంగు రాము,గొట్టేముక్కల రాములు, పిల్లి శివ,కస్తాల సైదులు,దగ్గుపాటి బాబురావు,వల్లపుదాస్ కృష్ణ గౌడ్, షేక్ సైదా, కస్తాల రవీంద్ర,అరుణ్ కుమార్, మాడుగుల దశరద్,కోలపూడి ప్రవీణ్,కామళ్ళ రాజా, ఉదారి రంజిత్ సాయి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ వెలమ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : వెలమ కులస్తులను తీవ్ర అసభ్య పదజాలంతో దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పలువురు వెలమ కుల అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల వెలమ సంఘ నాయకులు పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీగా తరలి వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, తీగల కరుణాకర్ లు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సంఘ వ్యతిరేక మాటలతో రెచ్చగొట్టే ధోరణితో సమాజంలో కక్షలు పెంచే విధంగా ఎమ్మెల్యే మాట్లాడడం సరైనది కాదన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను వెలమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే వెలమ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మునుముందు ఇటువంటి వ్యాఖ్యలు ఎవరు చేయకుండా ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుండపనేని కొండలరావు, గౌరవ అధ్యక్షులు రౌతు వెంకటేశ్వరరావు, కోశాధికారి నేలవెల్లి శ్రీనివాసరావు, సభ్యులు అమరనేని శేషగిరిరావు, గుండపునేని నాగేశ్వరరావు, పందిళ్ళపల్లి పుల్లారావు, కాచవరపు కృష్ణారావు, గుండపనేని వేణుగోపాలరావు, వేనేపల్లి సత్యనారాయణ, గుండపునేని ప్రభాకర్ రావు, వేనేపల్లి చిన వెంకటేశ్వర రావు, పులిగండ్ల పాపారావు, శ్రీనివాసరావు, తీగల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.





# గ్రంధాలయ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలి

## ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి మల్లెపంగు వెంకటేశ్వర్లు

## చిలుకూరు గ్రామ వాసికి దక్కిన అరుదైన గౌరవం



చిలుకూరు, మేజర్‌న్యూస్ : గ్రంధాలయ ఉద్యోగులకు ట్రెజరీ ద్వార జీతాలు చెల్లించాలని నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి మల్లెపంగు వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా టిఎన్‌జీవోస్ సంఘ కార్యాలయముల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా వేణుగోపాల చార్యులు అధికారికంగా వ్యవహరించి పించనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడులుగా పసుపులేటి నాగేశ్వర రావు,చిలుకూరు చిలుకూరు గ్రామ వాసి అయిన మల్లెపంగు వెంకటేశ్వర్లు, కోశాధికారి భవిరిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు మధుసూదన రావు, ఉపాధ్యక్షులుగా కె.శ్రీరాములు, ఎం.వీరాస్వామి, భీమిరెడ్డి, మట్టారెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఉపేందర్, వీరమని, నర్శయ్య, రాష్ట్ర సంఘ ప్రతినిధిగా దర్మూరి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా యన్.సుమతి, సిహెచ్ కేశవులు, ఎస్.నరసింహ, ఎం.రామారావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించినారని విలేకరులకు తెలిపారు.

# కిట్స్‌లో ఘనంగా స్నాతకోత్సవ వేడుక





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో ఉన్న కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం స్నాతకోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాదులోని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ఆచార్యులు కేపి సుప్రీతి పాల్గొనిపట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానవ విలువల తో కూడిన విద్యను, అత్యాధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, భవిష్యత్తును రూపొందించే ఆవిష్కరణలను చేపట్టాలని పట్టభద్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో:కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి ఇంజనీరింగ్లో పట్టబద్రులు కావడం ఎంతో గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని పట్టబద్ధులకు సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించాలని ఉద్దేశంతో ఈ కళాశాలను స్థాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, రామ రాజు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి,జనార్ధన్ శివాజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

# మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం

సంస్థాన్ నారాయణపురం (మేజర్ న్యూస్):- సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి నిరుపేద మహిళ గంటిల పద్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొని స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ రూ.5000 ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం చేతుల మీదిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరు ముత్యాలు, ఉప్పల శ్రీను, ఎడ్ల సత్తయ్య, చిలువేరు శంకర్, సోమనబోయిన చంద్రశేఖర్,సికిలామెట్ల ప్రభాకర్, చిలువేరు వెంకులు, చిలువేరు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26న జరిగే సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం (మేజర్ న్యూస్):- డిసెంబర్ 26న సీపీఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నల్లగొండలో 50వేల మందితో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో పల్లా వెంకట్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదని నిర్భందాలు, జైలు అనుభవించన వారిలో కమ్యూనిస్టులు ముందు ఉంటారని తెలిపారు. సీపీఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్రను తెలియజేసేందుకు డిసెంబర్ 30 నుండి సంవత్సరం పాటు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ నాయకులు సురవరం రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నిర్ణీత సమయంలోపు ఎస్ఎల్బీసీ, డిండి లిఫ్టులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. మునుగోడు నియోజకర్గంలో కొన్ని గ్రామాలకు కూడా నీరు అందించే



బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, అంజాచారి, కే.శ్రీనివాస్, బచ్చుగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ముందస్తు సమాచారంతో నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బాధలు భూమి లేదా మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, మండల కమిటీ నాయకులు తలారి మాతయ్య, కోట నాగరాజు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి జూలకంటి వినతి



దామరచర్ల, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శనివారం దామరచర్ల మండలం యాదాద్రి ధర్మల్ ప్రాజెక్టుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు పట్టణంలోని మధ్యలో ఉన్న రాంనగర్‌లో వేల టన్నుల చెత్త పెద్ద పదార్థాలు అక్కడ వేయడంతోపాటు చెత్తను కాల్చడం వల్ల కాలుష్యం విషవాయువు ప్రజలు అనారోగ్యాల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా కాలనీ ప్రజలు ఉండలేక దూరప్రాంతాలకు వలచేలుతున్నారని ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు వివరించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు ఎన్నికల ముందు సాగర్ ఎడమకాల వర్ణ లెఫ్ట్ ఇరిగేషన్లు ప్రాజెక్టులు అంతర్భాగంగా ప్రభుత్వమే నడుపుతుందని హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారంలో ఉండడం వల్ల లిఫ్టులను మరమ్మతులు చేసి ప్రభుత్వం నిర్వహణ చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. లిఫ్టనును పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు నిధులు కేటాయించాలన్నారు. లిఫ్టుల నిర్వహణకు ఆపరేటర్లను సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్న డంపింగ్ ఆడును తొలగించి వేరే చోటుకు మార్చాలన్నారు. యాదాద్రి ధర్మం పవర్ ప్లాంట్‌లు భూములు కోల్పోయిన రైతులు అందరికీ ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు దామచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలన్నారు సి ఎస్ ఎస్ ఆర్ కింద వైటిపిఎస్ ను అనుకొని ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. అరుణల వారందరికీ ఇందులో మీ ఇల్లు భరోసా అందించాలని పెండింగ్లో ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. దామరచర్ల మండలంలో పాత రైల్వే స్టేషన్‌ను పునర్ధరించి రైతుల రాకపోకలను అయ్యే విధంగా చూడాలన్నారు. మండలంలో అన్ని లింకు రోడ్లను మరమ్మతు చేపట్టి బీటీ రోడ్లు వేయాలన్నారు పోడు భూమి సాగు చేసుకున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, వినోద్ నాయక్, నాయకులు పాపా నాయక్, ఎర్రనాయక్, బైరం దాయనంద్ ఉన్నారు.


# మాజీ ఎంపీపీ మంచికంటి జనర్ధాన్ గుప్తకు అశ్రునివాళిలు



సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ ః సంస్థాన్ నారాయణపురం కాంగ్రేస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపీపీ మంచికంటి జనర్ధాన్ గుప్త శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల కాంగ్రేస్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం ప్రకాటించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ వంగూరి సత్తయ్య, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్, తంబాయి తండా మాజీ సర్పంచ్ జర్పుల కవిత జగన్, సీనియర్ నాయకులు రాచకోండ రమేష్ బాబు, జక్కడి మోగారెడ్డి, ఉప్పల కృష్ణ, చిలువేరు అంజయ్య, జక్కర్తి రాజు, ఉప్పల రాజయ్య, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు మెగావాత్ రెడ్యానాయక్, మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రేస్ కార్యదర్శి కోండ నవీన్, గునగంటి రాజు, ఉష్కాగుల సాయిబాబా, అంద యాదయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# సారూ... ఆకలవుతోంది !

## - 'పది'లో ప్రత్యేక తరగతుల నిర్వహణ - అల్పాహారం అందిస్తే విద్యార్థులకు మేలు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పదో తరగతి వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళల్లో ఇవి కొనసాగుతుండగా.. త్వరలో ఉదయం పూట ప్రారంభం కానున్నాయి. సాయంత్రం అదనంగా సమయం వేచించాల్సి రావడంతో విద్యార్థులు నీరసించిపోతున్నారు. గతేడాది దాతల సహకారంతో అల్పాహారం (స్నాక్స్ )అందించగా ప్రస్తుత విద్యాసంవత్సరంలో మాత్రం ఇంకా దృష్టి సాధించడంలేదు. మార్చి రెండో వారంలో పరీక్షలు జరగనున్నాయి. జిల్లాను మెరుగైన స్థానంలో నిలిపేందుకు విద్యాశాఖ అధికారులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా గత నెల 1వ తేదీ నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. మరో 2 నెలల పాటు కొనసాగనున్నాయి. మండలంలో ప్రభుత్వ 12, ఆదర్శ 1,కస్తూర్బా 1 పాఠశాలలు ఉండగా 10వ తరగతి విద్యార్థులు సుమారు 280 మంది దూర ప్రాంతాల నుంచి ఉదయమే వస్తుంటారు.ఇంటి వద్ద కొందరు తినడం,మరికొందరు ఖాళీ కడుపుతోనే బడికి వెళ్తున్నారు. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు భోజనం తిన్నప్పటికీ ఇంటికి వెళ్లే సరికి సాయంత్రం ఆరు అవుతుంది. సాయంత్రం పాఠశాల నిర్ణీత వేళల తరువాత 45 నిమిషాల పాటు తరగతులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రత్యేక తరగతులు ప్రారంభమై నెల రోజులు గడిచింది. వచ్చే నెల నుంచి ఉదయం పూట తరగతులు ప్రారంభమై కానున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపి ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో స్నాక్స్ ఏర్పాటు చేస్తే విద్యార్థుల ఆకలి తీర్చిన వారవుతారు.

సూర్య



# ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో అమర వీరుల స్మారక భవనంలో పిన్నపరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని వారు ఎంతో ఆశతో ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.మొబైల్ యాప్ ద్వారా సర్వేచేసి నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగిందని తక్షణమే సర్వే చేయించి ఇండ్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనా కాలంలో నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు కాక ఇబ్బందులకు గురయ్యారన్నారు.కార్యక్రమంలో తంగెళ్ల వెంకటచంద్ర,నూకల లక్ష్మీ నరసమ్మ,షేక్ ఖాసిం, మాదూరి నరసింహచారి, సిద్దిల వెంకటయ్య, చందాలబిక్షం,నెట్టే వెంకటేశ్వర్లు, బండి గోపి,ఆవుల సైదులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు యోహాన్‌కు ఘనసన్మానం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని తిలక్ నగర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు కోల్లపూడి యోహాన్‌ను తిలక్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం తరపున యువకులు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘ యువకులు మాట్లాడుతూ యోహాన్ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి,వర్ధంతి కార్యక్రమాలు అందరిని కలుపుకొని తన సొంత ఖర్చులతో చేయడం పట్ల ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కోలపూడి డేవిడ్, లచ్చుమల్ల నాగేశ్వరరావు,కోలపూడి కాంతయ్య. మామిడి కోటేశ్వరరావు, ఇజ్రా యిల్, అంబేద్కర్ సంఘ యువకులు లచుమల్ల హరీష్,నూకతోటి ప్రమోద్, కోలపూడి ఇసాక్,సతీష్, గోలి రాజ్,కోలపూడి కమలాకర్, లచ్చుమల్ల సైదులు, మామిడి సామెల్,కుడితొట్టి నిఖిల్, కోల్లపూడి విక్రమ్,కుడితెట్టి హరీష్ పాల్గొన్నారు.

# ప్రాచీన హస్తకళలు కాపాడి ముందు తరాలకు అందించాలి

## – ఫ్యాషన్ డిజైనర్ కృష్ణమూర్తి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చేనేత హస్త కళలను అధ్యయనం చేయడానికి



హైదరాబాదులోని అర్నిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం మల్కాపురంలోని టెక్స్టైల్ పార్క్ లను శనివారం సందర్శించారు. కొయ్యలగూడెం లో ప్రకృతి రంగులతో వస్త్రాలను తయారు చేసే విధానాన్ని దుద్యాల శంకర్ వారికి వివరించారు. ప్రకృతి నుంచి రంగులను సేకరించే పద్ధతిని, వాటితో పర్యావరణహితంగా వస్త్రాలకు రంగులను అద్దే విధానాన్ని విద్యార్థులు అధ్యయనం చేశారు.  మల్కాపురం టెక్స్టైల్ పార్కులోని "మిమీ క్రాఫ్ట్స్" హస్త కళల కేంద్రాన్ని విద్యార్థుల బృందం సందర్శించింది. ప్రాచీన హస్తకళలైన బాతిక్, స్క్రీన్, బ్లాక్, టై అండ్ డై పద్ధతుల్లో వస్త్రాలపై డిజైన్లు వేయడాన్ని వారికి ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే. కృష్ణమూర్తి వివరించారు. ప్రాచీన హస్తకళలను కాపాడి ముందు తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ యూనిట్ ను ప్రారంభించినట్టు వివరించారు. ఈ సందర్శనలో ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ఫ్యాకల్టీలు ఎం. సరిత, జె. రచిత, జి. రక్షిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో, ప్రతిరోజు అయ్యప్ప శరణు ఘోష



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లో ప్రతి ఇంట్లో, ప్రతిరోజు అయ్యప్ప శరణు ఘోష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప గురు స్వాములు తెలిపారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ ఏలాంటి  ఆర్భాటం లేకుండా, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కేవలం 11 శరణు ఘోషలు చెప్పితే చాలని అయ్యప్ప గురు స్వాములు భరత్ స్వామి, జగతయ్య స్వామి అన్నారు. శనివారం మాల్ మార్కెట్‌కు చెందిన ధనలక్ష్మి హార్డ్వేర్ షాపు యజమాని  భావర్ లాల్ ఇంట్లో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మహేందర్ గురుస్వామి, వినీత్, బాధపెల్లి శ్రీకాంత్, మల్లోజు గణేష్,. కిరణ్, గోపి, కార్తీక్, బండారు. రాజేష్, పడకంటి శివ, కన్నయ్య, అయ్యప్ప స్వాములు తదితరులున్నారు. ఈ సందర్భంగా భరత్ గురుస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు ,సనాతన ధర్మం గురించి  పాటుపడాలని వారు సూచించారు. అయ్యప్ప మాల ధారణ అనేది చాలా పవిత్రమైన కార్యం అన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నాగారం, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నాగారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శనివారం ఎస్ఎస్ఏ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షను చేపట్టారు.  ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు మండలంలోని పిఆర్టియు, టిపిటిఎఫ్,యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు హాజరై మద్దతు తెలిపారు.  అనంతరం ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ  ఎస్ఎస్ఏ ఉద్యోగులు గత 18 ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నారని,వారి శ్రమను గుర్తించి ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,అప్పటి వరకు  మినిమం టైమ్ స్కేల్ ను వర్తింపజేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవితభీమా 10 లక్షలు, ఆరోగ్యభీమా 5 లక్షల సౌకర్యం 61 సం.లు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. సమగ్ర శిక్షాలోని పిటిఐలకు 12 నెలల వేతనం ఇవ్వాలి. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు కె.చక్రధర్, మండల అధ్యక్షుడు వి.మల్లయ్య, యుటిఎఫ్ మండలాధ్యక్షుడు బి.మహేష్ నాయకులు శ్రీనివాస్, రాందాస్,బ్రహ్మం, వెంకన్న, కెఎల్ఎన్ రావు, ఎస్ఎస్ఏ మండల అధ్యక్షుడు స్వామి గౌడ్, హరి ప్రసాద్, శీరీన్, సరిత, వెంకటేశ్వర్లు, లతా పాల్గొన్నారు.



# యాగమూర్తులకు హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన.

# ఆర్థిక సహాయం అందజేసిన గుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : 7వార్డులో ఇటీవల కాలంలో స్వర్గస్తులైన గుండు ఐలయ్య దశ దినకర్మ సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ 50కేజీల బియ్యంను వారి కుటుంబ సభ్యులైన కుమారులకు అందించారు. ఇలా గత 10 సంవత్సరాలుగా 75 మంది, దశదిన కర్మలకు బియ్యం అందించడం జరిగిందని మున్సిపల్ చైర్పర్సన్ తెలియజేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలకు మనం చిన్నగా చేసే సహాయం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడసంగం అధ్యక్షులు గందమల్ల ఉపేందర్ గౌడ్, కీసరి బాలరాజ్ గౌడ్, బల్ రెడ్డి, కోలా మెస్సయ్యా గౌడ్, బ్రహ్మ చారి, ఆరే లక్మినారాయణ గౌడ్, ఎరుకల హారెందర్ గౌడ్, సుధాగాని వెంకటేష్, గుండు రమేష్ గౌడ్, బందరపు ఐలయ్య గౌడ్, సుదగాని నరేష్ గౌడ్, గుండు శ్రీకాంత్, గుండు భలకిరాన్, ఆరే కనకరాజు గౌడ్, ఆరే శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం స్పందించకపోతే నిర్వదిక సమ్మె

## – జిల్లా అధ్యక్షుడు మొలుగూరి కృష్ణ

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా కలెక్టర్ కార్యక్రమం ముందు నిరవదిక సమ్మె కొనసాగిస్తామని నల్గొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అద్దక్షుడు మొలుగూరి కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యక్రమం ముందు రెండవ రోజు రిలే నిరసన దీక్షలు చేపట్టడం జరిగిందని వెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీస్‌ను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, పే స్కేల్ వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి ప్రతి లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించాలని దీక్షా శిబిరానికి వచ్చిన వివిధ ఉపాధ్యాయ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, బిక్షమయ్య, సుజాత, పరమేష్, లలిత, లక్ష్మి  శోభ, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ రాష్ట్ర కాన్ఫరెన్స్ సమావేశానికి తరలివెళ్లిన నాయకులు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని రవీంద్రభారతిలో శనివారం ఏర్పాటు చేసిన ఐఎన్టీయూసీ రాష్ట్ర కాన్ఫరెన్స్ సమావేశానికి ఐఎన్టీయూసీ నియోజకవర్గ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య,కాంగ్రెస్ పార్టీ చిట్యాల అమర్నాథ్ రెడ్డి, ఐఎన్టియూసీ పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్, మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి, జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము, గరిడేపల్లి మండల అధ్యక్షుడు వల్లపుదాసు రాజు, సయ్యద్ ముస్తఫా, మద్ద నాగేందర్, మల్లయ్య పాల్గొన్నారు.

# గుర్రంపోడ్ మండల బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు ఆధ్వర్యంలో నేడు నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకునేందుకు బయలుదేరిన గుర్రంపొడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను అడ్డుకొని ముందస్తు అరెస్టు చేసిన గుర్రంపూడ్ మండల పోలీసులు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు పరిపాలన చేతకాక బిఆర్ఎస్ నాయకుల పై విమర్శలు తప్ప... సంవత్సర కాలంలో ప్రజలకు చేసినది ఏమీ లేదు... పోలీసులను అడ్డుపెట్టుకొని విపక్షాల గొంతు నొక్కుతున్నారు అని విమర్శించారు అరెస్టు అయిన వారిలో మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి, కామల్ల రాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న గౌడ్,షేక్ సిరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, వెలుగు శంకర్, ఆవుల కృష్ణ, వనమాల మహేందర్, మేడి లింగయ్య,కొండ్రాపల్లీ గిరి,జెల్ల లింగయ్య, మామిడి గిరి, సాంబయ్య ఉన్నారు.

# అందుగుల వెంకటేష్‌ను పరామర్శించిన మునుకుంట్ల రాజేశ్ రెడ్డి, పోలే ప్రసాద్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్రంపోడు మండలం మక్క పల్లి గ్రామానికి చెందిన అందుగుల వెంకటేష్ ను శనివారం బీఆర్ఎస్ యువ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి,పోలే ప్రసాద్ పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.



# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన మల్లోజు నాగార్జునా చారి అయ్యప్ప మాల ధారణ చేసి మండల దీక్ష పూర్తి చేసుకొని శబరి యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా శనివారం హైదరాబాదులోని శివాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పాల్గొని అయ్యప్ప పాద నమస్కారం చేశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, అందరూ వారికున్న సమయంలో కొంత సమయాన్ని దైవారాధనకు ఉపయోగించాలని, అయ్యప్ప స్వాములు వారి శబరిమల యాత్ర చేసి హరిహర పుత్ర అయ్యప్ప స్వామిని దర్శించుకొని వారి యాత్రను విజయవంతంగా ముగించుకొని రావాలని పేర్కొన్నారు.

# మునగాల మండలంలో 36,971 ఓట్లు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలలో 36,971 ఓట్లు నమోదు అయినట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మునగాల మండల ఓటర్ జాబితాను విడుదల చేసి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశాల మేరకు ఈ ఓటర్ జాబితా ముసాయిదాను విడుదల చేసినట్లు తెలిపారు. 22 గ్రామ పంచాయతీలలో 210 వార్డులలో 18,028 పురుషుల ఓట్లు, 18,943 మహిళల ఓట్లు ఉన్నాయన్నారు. ఈ వాటర్ జాబితాను అన్ని గ్రామ పంచాయతీలలో నోటీస్ బోర్డు లో ఉంచినట్లు తెలిపారు. ఈ వాటర్ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ధారా శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ



మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో శనివారం మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ చిల్లంచర్ల హరికిషన్ నెల మాసికం సందర్భంగా కుటుంబ సభ్యులు వృద్ధులకు చీరలు, బియ్యం పంపిణీ చేసి వృద్ధాశ్రమానికి రెండు బెంచీలు బహుకరిస్తామని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం నిర్వాహకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ హరి కిషన్ ఉన్నప్పుడు ఈ వృద్ధాశ్రమంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయన అకాల మరణం చాలా బాధాకరమని కుటుంబ సభ్యున్ని కోల్పోయినట్టుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లం చర్ల నాగమణి, సాయి, ఠాగూర్, సత్యనారాయణ, ప్రభాకర్ రావు, గిరిధర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాదిగల అణచివేతకు రేవంత్ రెడ్డి కుట్రలు

## బొజ్జ చిన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ఆగష్టు 1న భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పును నిండు శాసనసభలో స్వాగతించి మొట్టమొదటతెలంగాణలో అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు మరోవైపు వర్గీకరణకు వ్యతిరేకంగా మాల ఎమ్మెల్యే లను ఉసిగొల్పడం ద్వంద్వ నీతికి నిదర్శనం అని తెలియచేస్తున్నాం. అవకాశాలకోసం కండువాలు మార్చే వారికి చిత్తశుద్ధి ఉండదని గుర్తు చేస్తూ నిజంగా చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న మాల ఎమ్మెల్యే లు గడ్డం వివేక్ నాగరాజు లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. షెడ్యూల్ కులాల్లో ఎబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కాకుండా 30 సంవత్సరాలుగా అడ్డుకున్నది, అడ్డుకుంటున్నది స్వార్థ పరులైన కాకా గడ్డం వెంకటస్వామి కుటుంబమేనని ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ లో చేరిపోయి మాదిగలకు ఉపకులాలకు అవకాశాలు అందకుండా డబ్బు బలంతో రాజకీయాలను శాసిస్తున్నదని గుర్తుచేస్తున్నాం. అందులో భాగమే పెద్దపల్లి ఎస్సీ రిజర్వేషన్ పార్లమెంటు పరిధిలోని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ఒకే కులం ఒకే కుటుంబం అనితెలియజేస్తున్నాం ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయంఅంటూ జపం చేస్తూ, ప్రగల్భాలు పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా దళితుల్లో సామాజిక న్యాయానికి విరుద్ధంగా వెంకటస్వామి కుటుంభానికి తోడై మాదిగ జాతికి ద్రోహం చేస్తున్నడని ఈద్రోహానికి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రతీకారం తప్పదని గుర్తు చేస్తున్నాం,హెచ్చరిస్తున్నాం. మందకృష్ణ మాదిగతోనే సామాజిక న్యాయం అని చెప్పులు కుట్టిన చేతులే చరిత్ర తిరగ రాస్తాయని ఎస్సీ రిజర్వేషన్ల రాజకీయ దోపిడీకి పాల్పడ్డకుటుంబమే నేడు సామాజిక న్యాయం అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అడ్డు పడుతుందని అందులో భాగంగమే హైదరాబాద్‌లో మాలల సభ అని, కుట్రలను చేదించివర్గీకరణ అమలు చేసుకొనే దమ్ము మాదిగ, ఉపకులాలకు ఉన్నదని వర్గీకరణ అడ్డుకోవడం ఎవరితాత తరం కాదని గుర్తు చేస్తున్నాం. స్వార్థ బుద్ధి తో సామాజిక న్యాయానికి విరుద్ధంగా వివేక్ వెంకటస్వామి కుటుంబం చేస్తున్న కుట్రలకు మాలలు భలికావద్దని పిలుపు నిస్తున్నాం.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

## బిజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమ అరెస్టులకు భయపడేది లేదనీ బిజేపీ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ప్రభుత్వానికి సవాలు చేశారు.శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో నేపథ్యంలో మండల బిజెపి పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు ఎన్ని రోజులు చేస్తారని ఆయన మండి పడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్కటి హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. ఏదో మాయ గారిడిగా వచ్చి ఇది చేస్తాం అది చేస్తాం అని చెబుతూ ప్రజలను మభ్యపెట్టిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎన్నాళ్ళు ప్రజల్ని మోసం చేస్తారని విమర్శించారు.ఎన్నిసార్లు అక్రమ అరెస్టులు చేసినా భయపడం అన్నారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు బిజెపి పార్టీ తరుపున పోరాటం చేస్తామన్నారు.తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్,యువమోర్చా జిల్లా కార్యదర్శి పులకరం సైదులు,దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య,బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్,బొల్గురి కృష్ణ,దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,పోలే వెంకటేశ్వర్లు తదితరులు లు ఉన్నారు.

# చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను పర్యవేక్షించిన రాచకొండ సిపి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ పర్యటన సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ను శనివారం పర్యవేక్షించారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే క్రమంలో త్రిబుల్ ఆర్ బాధితులు రాచకొండ కమిషనర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర,చౌటుప్పల్ డివిజన్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ టౌన్ సీఐ మన్మధ కుమార్, చౌటుప్పల్ త్రిబుల్‌ఆర్ బాధితులు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు బురుగు కృష్ణారెడ్డి, జాల వెంకటేష్ సందగళ్ళ మల్లేష్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారము సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు, పంచామృతాభిషేకం కార్యక్రమాలతోపాటు కలశ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలువేరు బాల నరసింహ, సుజిత దంపతుల ఆర్థిక సహాయంతో స్వామివారి పూజాభిషేకాలతో పాటు స్వాములకు, భక్తులకు మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం సభ్యులు రాపోలు రామచంద్రం, ఏన్నం శివకుమార్, గంగపురం వెంకటేష్, దోర్నాల గణేష్, శెట్టి శ్రీనివాస్, రేపాక జగన్ గుప్తా, కర్నాటి నరసింహ, దొంత సుదర్శన్, నరసింహ, తదితరులు ఉన్నారు.

# పోచమ్మ గుడి పునర్నిర్మాణం ప్రారంభించిన బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండల పరిధి రంగాపురం ఎస్సీ కాలనీలో పోచమ్మ గుడి నూతన పునర్నిర్మాణం కార్యక్రమానికి రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల పునర్నిర్మాణం శుభపరిణామమని,ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం గ్రామస్తులు బొక్క జైపాల్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు దాతరి రవి,కాసుల జంగయ్య గౌడ్,ఎస్సీ కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# సరదా కోసం వచ్చి ఐదుగురు యువకులు మృతి

## చెరువులోకి దూసుకెళ్లిన కారు

## ప్రాణాలతో బయటపడ్డ మరో యువకుడు
















భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం గ్రామం శివారులో శనివారము తెల్లవారుజామున చోటుచేసుకుంది. కారులోని మరో యువకుడు మేడబోయిన మణికంఠ కారు అద్దాలు పగలగొట్టి బయటపడి ఈదుకుంటూ స్వల్ప గాయాలతో ఒడ్డుకు చేరాడు. మృతులను హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీ, సిరి నగర్ కాలనీకి చెందిన తీగుళ్ల వంశీ (24), ఇంద్రపల్లి హర్షవర్ధన్ (22), జల్ల వినయ్ (21), వీరమల్ల విగ్నేశ్వర్ (20), బల్లు (19)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్ర వారం ఆరుగురు యువకులు అర్ధరాత్రి మారుతి షిఫ్ట్ డిజైర్ కారులో ఇంటి నుంచి బయలుదేరి సరదాగా హైదరాబాదులో తిరుగుతూ తెల్లవా రుజామున ఈతకల్లు కోసం పోచం పల్లికి వచ్చారు. అయితే తెల్లవారుజామున ఆకలి కావడంతో టిఫిన్ చేసేందుకు వెతకగా దొరక్కపోవడంతో మళ్లీ మండల సమీపంలోని కొత్తగూడెంకు వెళ్లారు. మరల ఈత కళ్ళు కోసం పోచంపల్లి వైపు తిరిగి వస్తుండగా మార్గమధ్యలోని జలాల్ పురం గ్రామ శివారులోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ పక్కన చెరువు కట్టపై మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లి మునిగింది. కారులో ఉన్న మణికంఠ మాత్రమే కారు అద్దాలు పగులగొట్టి బయటికి వచ్చి ఈదుకుంటూ ఒడ్డుకు చేరగా మిగతా ఐదుగురు యువకులు బయటకు రాలేకపోవడంతో ప్రాణాలు విడిచారు. ఒడ్డుకు చేరిన మణికంఠ రోడ్డుపై అటువైె వెళుతున్న వాహనదారులను ఆపగా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాలను వెలికి తీశారు. సంఘటన స్థలానికి చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ,సిఐ రాములు, స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ ,ఎస్ఐలు చేరుకొని పరిశీలించి మృతదేహాలను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## ప్రభుత్వ పాఠశాలలో పిఈటి లేకపోవడం బాధాకరం

## బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల వంశీ గౌడ్



బీబీనగర్, మేజర్,న్యూస్ః విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యతో పాటు ఆటలు కూడా అంతే ముఖ్యమని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల వంశీ గౌడ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్వీ గురుకుల బాటలో భాగంగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నాతో కలిసి సందర్శించారు. పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నం భోజనాని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించడం లేదని,విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యముఖ్యమని ప్రభుత్వ పాఠశాలలో ఆటలు నేర్పించడానికి పిఈటీ లేకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం ముఖ్యమంత్రికి విద్యావ్యవస్థపై పట్టింపు లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని,పేద మధ్య తరగతి విద్యార్థులను చదవుకు దూరం చేస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. 10 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ విద్యను అస్తవ్యస్థం చేసిందన్నారు.గురుకులలో నాణ్యమైన భోజనం అందించక అనేక మంది పేద విద్యార్థులు మరణించారని అన్నారు.గత బీఆర్ఎస్ పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో సన్న బియ్యంతో భోజనాన్ని అందించడం జరిగిందని గుర్తు చేశారు.వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో వెంటనే పిఈటీలను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కడెం కిరణ్‌కుమార్,బండమీది భాను గౌడ్,ఎరుకల క్రాంతి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులను వాడుకోవడాన్ని ఖండిస్తున్నాం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ప్రజాపాలన పేరుతో ఆర్టీసీ బస్సులను వాడుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శాలిగౌరారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి సభకు ఆర్టీసీ బస్సులు వాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికి పల్లెల్లో ఆర్టీసీ బస్సులు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లక్షల మంది విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అధికారులు అలోచించకుండా ప్రభుత్వానికి అనుకూలంగా నడుచుకోవడం సమంజసం కాదని, నల్గొండ, నకిరేకల్‌లోని ప్రయివేటు విద్యా సంస్థలకు ఒక రోజు సెలవు ప్రకటించడం దుర్మార్గమని అన్నారు.

# అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి సంక్షేమ పథకాలు అందుతాయి

## నల్గొండ చేనేత జౌళి శాఖ ఏడీఓ గోపాల్



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి సంక్షేమ పథకాలు అందుతాయి అని నల్గొండ చేనేత జౌళి శాఖ ఏడీఓ గోపాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు చెరుకు సైదులు, పట్టణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చిలుకూరు మధు, కొరటికలు చేనేత కార్మిక అధ్యక్షుడు చెరిపెల్లి లక్ష్మయ్య, పలివేల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గుర్రం రాందాస్, కార్యదర్శులు చెరిపెల్లి రాము, కర్నాటి రాజు,గంజి నరేందర్, పలివేల పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు చెరుకు సత్యనారాయణ, చెరుపల్లి సత్తయ్య, మిర్యాల మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్టు చరిత్రలో లేదు

## పూర్తిస్థాయి రుణ మాఫీ చేయకపోతే రైతులు ఓటుతో బుద్ధి చెపుతారు



చండూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ఆధ్వర్యంలో రైతుల రోడ్డు మీద బైటాయించి, ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 2 లక్షల రుణ మాఫీ హామీ నీ పూర్తి స్థాయి లో అములు చేయలేదు అని ,ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఇప్పుడు రుణ మాఫీ చేయని ప్రభుత్వం ఇప్పుడు ప్రజా పాలన విజయోత్స వాలని జరుపుకుంటున్నారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం నిలబడినట్టు చరిత్రలో లేదు అని రైతులు వ్యాఖ్యానించారు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు, ఇరిగి రామలింగయ్య ,గుణగంటి లింగయ్య,గడ్డం లింగయ్య,ఇరిగి అంజమ్మ, కొత్తపల్లి సావిత్రి,వెంకటమ్మ,సాయి, ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు పట్ల హర్షం

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లాలో జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయడం పట్ల సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కరీమ్ బేగ్‌లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిలు గత ఐదేళ్ల క్రితం జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారని, వారి కృషి ఫలితంగా నేడు కేంద్రం ప్రకటన చేయడం పట్ల వారు ధన్యవాదములు తెలిపారు.

# ప్రజా పాలన విజయోత్సవ సభకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం నుండి అన్ని మండలాలు అన్ని గ్రామ పంచాయతీల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నల్లగొండలో జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు బయలుదేరారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో జరగనున్న ప్రజా విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ సభకు బయలుదేరి వెళ్లారు వారితో పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## - మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**- తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి**

**- సమగ్ర శిక్షా ఉద్యోగులకు 12నెలల జీతాలు అందించాలి**

**- పనికి తగిన వేతనం అందించాలి**

దేవరకొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద తెలంగాణ సమగ్ర ఉద్యోగుల నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి అని కోరారు. సమగ్ర ఉద్యోగులకు 12నెలల జీతాలు అందించాలి కోరారు. పనికి తగిన వేతనం అందించాలి అని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలలో ప్రస్థావించనున్నట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షడు వేముల రాజు, నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్ నాయక్, జనిబాబా, ఇలియస్ పటేల్,వాడత్య బాలు, తరి గోవర్ధన్,నజీర్, పొట్ట మదు, జామిర్ బాబా,తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు క్రాంతి మద్దిమడుగు, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు దారం శ్రీను, డివిజన్ ప్రధాన కార్యదర్శి, విజయ, శ్రీరాములు, రవి, శ్రీనివాస చారి, జమీర్, పాండు నాయక్, రాధ, యాదమ్మ, లెండాలె శ్రీనివాస్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



# అక్రిడేషన్ల జారి ప్రక్రియ వెంటనే చేపట్టాలి

## సూర్యాపేట అదనపు కలెక్టర్‌కు మెమోరాండం అందించిన టీఎస్ జెఏ నాయకులు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ల జారీ ప్రక్రియలు వెంటనే చేపట్టాలని కోరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు శనివారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ రెండు సంవత్సరాల గడువు ముగియగానే చేపట్టాల్సిన అక్రిడేషన్ల జారీ ప్రక్రియను ఎందుకు జాప్యం చేస్తున్నారో తెలపాలని కోరారు. వెంటనే ప్రెస్ అకాడమీ చైర్మన్ స్పందించి అక్రిడేషన్ల జారీ ప్రక్రియను చేపట్టాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనకార్యక్రమలు చేపడతామన్నారు. మీడియా రంగంలో ఎంతో అనుభవం కలిగిన ప్రెస్అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కి వర్కింగ్ జర్నలిస్టుల సాధకబాదకాలు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు అదేవిధంగా సొంత ఇంటి కళను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు దేశగాని వెంకట్ గౌడ్, సూర్యాపేట పట్టణ కార్యదర్శి తప్పి అనిల్, అసోసియేషన్ నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్, చందుపట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి. కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు.